TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 180 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.25.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## సింగరేణి విచ్ఛిన్నానికి బీఆర్ఎస్ కుట్ర

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సింగరేణి విచ్ఛిన్నానికి బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. శనివారం హైదరాబాద్ లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వస్తున్న కథనాలను కొట్టి పారేశారు. బీఆర్ఎస్‌తో పాటు ఓ పత్రికాధిపతి అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎవరి కండ్లల్లో ఆనందం చూడాలని రాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పత్రిక రాసిన కథనాన్ని రక్తి కట్టిస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాయడం, ఆ వెంటనే విచారణకు ఆదేశించడాన్ని తాను స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఆ పార్టీ కోరితే 2014 నుంచి నేటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కేటాయింపులపై విచారణకు ఆదేశించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. సింగరేణి టెండర్లు, వాటికి సంబంధించిన ఫైళ్లు తన వద్దకు గానీ, రాష్ట్ర ప్రభుత్వం వద్దకు గాని రావని భట్టి స్పష్టం చేశారు.




పారదర్శకంగా సేవలందించేందుకు సంస్థకు చెందిన బోర్డు స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థ విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారనీ, రాజకీయ జోక్యానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. నైని కోల్ బ్లాక్ టెండర్లలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్?రెడ్డి బామ్మర్ది సుజన్?రెడ్డికి చెందిన శోధా కన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్‌కు సంబంధం ఉందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణా నికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను ఆయన ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదనీ, 2022లోనే అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలుల్లోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధానంలో వచ్చిన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్? విధానంలో ఈ పద్ధతే అమల్లో ఉందని భట్టి తెలిపారు.

సైట్ విజిట్ నిబంధన మేం పెట్టింది కాదు

కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు సైట్ విజిట్ అనేది మేం పెట్టిన కొత్త నిబంధన కాదన్నారు. 2018, 2021, 2023లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్ (సీఎంపీడీఐఎల్ ) రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్ లోనే ఉందని స్పష్టం చేశారు. అలాగే ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్‌లోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏండ్లుగా అమల్లో ఉందని గుర్తు చేశారు. సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపర్చారన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇదే విధానాన్ని దేశవ్యాప్తంగా అనేక సంస్థలు అమలు చేస్తున్నాయని వివరించారు.

వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తనపై చేసిన ఆరోపణలు చేసిన పత్రిక వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని భట్టి డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆ రాతలు వ్యక్తిత్వ హననం జరిగినవిగా భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది శాశ్వత ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. 40 ఏండ్లుగా రాజకీయాల్లో విలువలు కలిగి ఉన్న నా వ్యక్తిత్వంపై దాడి చేయడం బాధించిందని పేర్కొన్నారు. తప్పుడు రాతలతో సంస్థలోని కార్మికులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ”సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది” అని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని వారి చెమటని స్వయంగా చూశాననీ, గద్దలను, రాబందులను, పెద్దలను వాలనివ్వనని భట్టి అన్నారు. సంస్థను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## స్కాం జరిగినందుకే నైనీ టెండర్ రద్దు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నైనీ టెండర్ రద్దు చేశారంటే.. స్కాం జరిగినట్టే కదా అని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మసిపూసి మారేడుకాయ చేయొద్దనీ, సోలార్ పవర్ స్కాంపై ఉప ముఖ్యమంత్రి భట్టి మౌనమెందుకు పాటిస్తున్నారని అడిగారు. రేవంత్ బామ్మర్ది కోసమే ఈ తతంగమంతా జరిగిందని తెలిపారు. సింగరేణి బొగ్గు, సోలార్ టెండర్ల వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన ప్రెస్ మీట్ పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు శనివారం ఎక్స్ వేదికగా స్పందించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, భట్టి విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని తెలిపారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా మసిబూసి మారేడు కాయ చేశారని తెలిపారు. ఎన్ని సాకులు చెప్పినా



కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజమని స్పష్టం చేశారు.

అందులో రేవంత్‌రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్‌గా పాత్ర పోషించిందీ నిజమని తెలిపారు. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్?ను రద్దు చేస్తున్నట్టు ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. తాను బయటపెట్టిన మరో కుంభకోణం సోలార్? పవర్? స్కాం గురించి ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని పేర్కొన్నారు. నైనీ టెండర్?ను రద్దు చేసినట్టే మిగతా అన్ని టెండర్లనూ ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. సైట్? విజిట్? సర్టిఫికేట్? నిబంధనను బీఆర్?ఎస్? మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్ధాలు అయిపోవని తెలిపారు. స్కాంలు, స్కీంలుగా మారిపోవని వివరించారు. సైట్? విజిట్? నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారరని అడిగారు. సైట్? విజిట్? అమలయ్యిందనీ, నైనీ టెండర్? రద్దు జరిగిందంటే స్కాం జరిగినట్టే కదా?అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్? జడ్జి లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవని సూచించారు. రేవంత్?రెడ్డి, అతని బామ్మర్ది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తానని హామీ ఇస్తే భట్టికి లేఖ రాయడానికి సిద్ధమని ప్రకటించారు.

## మున్సిపాల్టీల వారీగా బీఆర్ఎస్ ఇన్‌చార్జీల నియామకం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల కోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా బీఆర్ఎస్ ఇన్‌చార్జీలను నియమించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా ప్రత్యేక సమన్వయకర్తలను నియమించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాల్టీకి ఒక సీనియర్ నాయకుడిని ఎన్నికల ఇన్‌చార్జీగా బాధ్యతలను అప్పగించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఏకం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం ఈ సమన్వయకర్తల ప్రధాన బాధ్యతగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు వారు నిరంతరం ఆయా మున్సిపాల్టీల్లో అందుబాటులో ఉంటారని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఈ సమన్వయకర్తలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్టానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార



కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎన్నికల సరళిని, క్షేత్రస్థాయి నివేదికలను ఎప్పటికప్పుడు తెలంగాణ భవన్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అందేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ధరణి లోసుగుల వల్లే రిజిస్ట్రేషన్లలో అక్రమాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన వారిని, రిజిస్ట్రేషన్ల చలానా సొమ్మును కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌లో లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగాయని చెప్పారు. ఆ పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని అన్నారు. దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించామనీ, ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని వివరించారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు.

శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్?ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశాన్ని నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు, ఎవరి పాత్ర ఎంత, తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ధరణి పోర్టల్? ప్రారంభమైనప్పటి నుంచి మొత్తం 52 లక్షల లావాదేవీలకు గాను 35 లక్షల లావాదేవీలను పరిశీలించామని పొంగులేటి అన్నారు. వాటిలో ప్రాథమికంగా 4,848 లావా దేవీల్లో లోటుపాట్లు జరిగినట్టు గుర్తించామని వివరించారు.

విచారణ తర్వాత 1,109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు రూ.నాలుగు కోట్లు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తెచ్చిన ధరణి పోర్టల్?లోని లొసుగులను ఆసరాగా చేసుకుని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్? ద్వారా ఆడిట్? నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని గుర్తు చేశారు. తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్? కేసులను నమోదు చేశామన్నారు.

వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు రూ.వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు రూ.పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్? అవినీతిమయమని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

నేడు ఖమ్మంలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్?ల అందజేత

మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్?లు జారీ చేశామని పొంగులేటి చెప్పారు. ఆదివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేస్తామని వివరించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటెలిజెన్స్? అదనపు డీజీ విజయ్ కుమార్, ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డీఐజీ ఎమ్ సుభాషిని, సీఎమ్ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎ సంపత్, ఎన్ఐసీ ప్రతినిధి శ్రీనివాస్, హోంశాఖ సలహాదారు పి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌వి మతిలేని మాటలు : మీడియా చిట్ చాట్‌లో పొంగులేటి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగ్గా లేదనీ, మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రెఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు కేటీఆర్ రెఫరెండం అన్నారని గుర్తు చేశారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుందని చెప్పారు. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్టు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామంటూ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్?వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీల పని అన్నట్టుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అక్రమాలు జరిగినట్టుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారని అన్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్టుగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. అధికారంలోకి వస్తామంటూ పగటి కలలు కంటున్నారని చెప్పారు.

## బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం

### బీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 24: మెట్ పల్లి: ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని బీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం పేర్కొన్నారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం స్థాపించబడిన సందర్భంగా 2011 నుంచి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. “ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి భారత పౌరుడి బాధ్యత. మనం వేసే ఒక్క ఓటు దేశ పాలన దిశను నిర్ణయిస్తుంది. ఓటు వేయకపోవడం అంటే ప్రజాస్వామ్యానికి మన వంతు బాధ్యతను విస్మరించినట్టే” అని స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (BLO\T) ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు. ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు చేయడం, అర్హులైన యువతను ఓటర్లుగా చేర్చడం, ఓటరు జాబితాలో సవరణలు చేయించడం వంటి బాధ్యతలను దీూలు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. “ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్న మూలస్తంభాలు బీఎల్‌ఓలే” అని అన్నారు.

యువ ఓటర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,

“దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి. ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి పాలనకు



మార్గం సుగమమవుతుంది” అని పిలుపునిచ్చారు.

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలు, మండలాలు, గ్రామస్థాయిలో ఓటరు నమోదు శిబిరాలు, అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని అన్నారు.

చివరగా నజీమా బేగం మాట్లాడుతూ,

“బాధ్యతాయుతమైన ఓటరు ఉన్నప్పుడే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యం. ప్రతి ఒక్కరూ తమ ఓటు విలువను గుర్తించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి” అని పిలుపునిచ్చారు.

# దళితులను వేధింపులకు గురి చేయవద్దు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



పాక్ పట్ల గ్రామంలో దళితుల భూములను వీడిసి బలవంతంగా తీసుకున్న భూములను పరిశీలిస్తున్న ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,



ఆర్డీవో రత్న కళ్యాణి తో కలిసి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు భూ సమస్యను వివరిస్తున్న వృద్ధురాలు



ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పుష్పగుచ్చ అందజేసి స్వాగతం పలికిన ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి, శంకర్,

నిర్మల్ జిల్లా సోన్ జనవరి 24 అమృత్ తెలంగాణ సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, శనివారం సాయంత్రం పర్యటించారు. గ్రామంలోని దళితులకు చెందిన భూములను వారి ఇష్టానికి విరుద్ధంగా, బలవంతంగా తీసుకుంటున్నారన్న ఫిర్యాదులపై ఆయన గ్రామాన్ని సందర్శించి, భూ యజమానులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ యజమానుల సమ్మతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే అధికారం ఎవరికీ లేదని, దళితుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం సహించదని అన్నారు. దళిత రైతులు స్వచ్ఛందంగా ఇచ్చినంత భూమిని మాత్రమే తీసుకోవాలని, వారి ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని చేతిలోకి తీసుకుని అనధికారికంగా దళితులను వేధింపులకు గురి చేయవద్దని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్తులకు చట్టాలు, హక్కులపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. దళితులను వేధింపులకు గురి చేయవద్దని, అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీవో రత్న కళ్యాణి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానంద్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శంకర్, తహసిల్దార్ మల్లేష్, అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి: ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లాలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో శనివారం కలెక్టరేట్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముందుగా ఆయనకు కలెక్టర్ పూల బొకే తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా, ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన అన్ని రకాల ప్రభుత్వ అనుమతులను సత్వరమే మంజూరు చేయాలన్నదే ముఖ్యమంత్రి గారి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆదిలాబాద్?ను ఒక అద్భుతమైన 'ఇండస్ట్రియల్ హబ్'గా తీర్చిదిద్ది, తద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కు ఆయన సూచించారు.

# కేంద్రీయ విద్యాలయం అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం : జిల్లా కలెక్టర్ రాజార్షి షా

## విద్యార్థుల పఠన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన రెండవ విద్యాలయ నిర్వహణ కమిటీ (ఎవీజ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల మౌఖిక పఠన నైపుణ్యం పెంపొందించడంపై దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బోర్డు పరీక్షల్లో గతంలో సాధించిన ఫలితాలను మరింత మెరుగుపరచి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అధిక మార్కుల శాతం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సహ పాఠ్య కార్యక్రమాలపైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పరిపాలన, అకడమిక్ పురోగతి, ఆర్థిక వ్యవహారాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అలాగే నూతన పాఠశాల భవనం నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించి, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులతో పాటు ప్రిన్సిపాల్ ఇన్?చార్జ్ అశోక్, అనిల్ కుమార్ సురేందర్, నిఖిల్ కుమార్, విశాఖ వాఘ్మారే, ఇతర విద్యాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఓదార్పు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్...





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్ జనవరి 24 అమృత్ తెలంగాణ రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు పరామర్శించిన మోహన్రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ ఇటీవలే బైంసా పట్టణం లోని సత్పుల్ బ్రిడ్జి పై జరిగిన దుర్ఘటన. సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో. ఏరిటిగా కార్. లారీ కంటైనర్ ఢీకొని నలుగురు మృతి చెందారు .కుబీర్. మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన ముగ్గురు రాజన్న(60) జి బాబన్న(70) భోజరం పటేల్(45) కుబీర్ మండల కేంద్రానికి చెందిన వికాస్ కార్ డ్రైవర్(25 )కుబీర్.బాధిత. కుటుంబీకులకు ప్రగడ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాలను మనోధైర్యం కల్పించారు వీరి కుటుంబాలను ప్రజా ట్రస్ట్ అండంగా ఉంటుందని మోహన్ రావు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిన్వార్ మనోజ్.ం అను.సంజు పాటిల్ సర్పంచ్. కుప్టి గ్రామస్తులు యువకులు. కుబీర్ గ్రామ సర్పంచ్ కందుర్ సాయినాథ్ మాజీ సర్పంచ్.విజయ్.పుప్పులా లింగం.తదితరులు పాల్గొనడం జరిగింది

అదే విధంగా కుబిర్ మండలంలోని సాశీగ్వి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూమన్న పక్షవాతంతో ఉండడం వల్ల అది తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్యాశీ గురించి అడిగి తెలుసుకున్నారు

# ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు సుస్థిర ఆదాయం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





హాజరైన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ఉద్యానవన పంటలు, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం బోరజ్ మండలం పెండల్ వాడ గ్రామంలో పర్యటించిన ఆయన, ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ – రైతు అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలను కలెక్టర్ వివరించారు. మొక్కల కొనుగోలు నుండి సాగు వరకు శాఖాపరమైన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని పాటించాలని, దీనివల్ల కూలీల ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సందేహాలను అధికారులను అడిగి తెలుసుకోవాలని, క్షేత్రస్థాయిలో ఉద్యాన అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సాంకేతిక సలహాలు అందించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి నర్సయ్య, తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వేణు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతోనే భూసార రక్షణ: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సేంద్రీయ ఎరువు వాడకండి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపినప్పుడే భూసార రక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం ఆయన జైనథ్ మండలం ఆడ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ (సేంద్రియ) ఎరువుల తయారీ కేంద్రాన్ని సందర్శించి, తయారీ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మితిమీరిన రసాయనాల వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పండించిన పంటలు ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సిద్ధంగా లభించే వ్యర్థాలతో ఎరువులను తయారు చేసుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎరువుల తయారీలో ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, కంపోస్టింగ్ ప్రక్రియ గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువుల విశిష్టతను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి, వారు స్వయంగా వీటిని తయారు చేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి యూనిట్ల ఏర్పాటు ద్వారా స్థానిక మహిళా సంఘాలకు, యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

పెద్దవంగర:అమృత్ తెలంగాణ:ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అన్నారు. మండలంలోని అవుతాపురం పీఎంశ్రీ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారు రూ.20 విలువైన 2 కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ముదుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజినపల్లి శ్రీనివాస్ తో కలిసి ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు.

# వీధిదీపాలతో ముస్తాబవుతున్న వేంపేట్ గ్రామం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 24: వేంపేట్ గ్రామంలో వీధిదీపాలు ఏవైతే వెలుగుతలేవో వాటిస్థానాల్లో కొత్తవాటిని అమర్చడం జరిగింది. చాలారోజుల నుండి ఇట్టి సమస్య ఉంది. గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం ఈ సమస్యను గుర్తించి పరిష్కారం చేయడం అభినంద నీయమని గ్రామస్తులు తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి,వార్డు మెంబర్స్ చంద్రాచారిదశకంఠ రాజు,జెల్ల శ్రీనివాస్ యాదవ్,నలిమెల అంజిరెడ్డి, గోరు మంతుల రఘు,మారంపెల్లి లతరమేష్,బక్కి సోనికళ్యాణ్ గ్రామప్రజలు శ్రీరాముల పురుషోత్తం,ఎలేటి చిన్నముత్యంరెడ్డి,కొట్టాల శ్రీనివాస్ రెడ్డి,ఇప్ప జలంధర్,బింగి గంగాధర్, న్యావతాబాద్ రమేష్,ఎలేటి వినోద్ రెడ్డి,డాక్టర్ రమేష్,చిట్యాల ఉదయ్ పంచాయతీ కారోబార్ భూమాచారిఎలక్ట్రీషియన్ దినేష్,వర్కర్ రాజం లు ఉన్నారు.

# వైభవంగా ముగిసిన నిర్మల్ ఉత్సవాలు

జిల్లా సంస్కృతి, సంప్రదాయాల కలయికతో మిన్నంటిన సంబరాలు
ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.
ఆరు రోజుల పాటు సందర్శకులతో కిక్కిరిసిన ఎన్టీఆర్ మినీ స్టేడియం.



నిర్మల్ ఉత్సవాల ముగింపు వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ఉత్సవాల ముగింపు వేడుకల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ఆటపాటలతో అలరించిన విద్యార్థులు



నిర్మల్ ఉత్సవాల ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

నిర్మల్ జిల్లా జనవరి 24 అమృత్ తెలంగాణ గర్వించదగ్గ చరిత్రను, వారసత్వ సంపదను కళా వైభవాన్ని చాటిచెబుతూ గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా సాగిన 'నిర్మల్ ఉత్సవాలు' శనివారం నాటితో ఘనంగా ముగిశాయి. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ నెల 19వ తేదీన ప్రారంభమైన ఈ సంబరాలు, నేటి ముగింపు వేడుకలతో జనసందోహం మధ్య ముగిశాయి. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు చివరి రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ కళాకారుల ప్రదర్శనలు, జానపద నృత్యాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వాణిజ్య స్టాల్స్, హస్తకళల ప్రదర్శనలు, రుచికరమైన ఆహార పదార్థాల శాలలు సందర్శకులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా చిన్నారులు ఆటపాటలతో స్టేడియం ఆవరణలో సందడి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ.. జిల్లా చరిత్రను, సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేయడంలో నిర్మల్ ఉత్సవాలు వేదికగా నిలిచాయని అన్నారు. అధికారులు, సిబ్బంది, స్టాల్స్ నిర్వాహకులు, ప్రజల సమష్టి కృషి వల్లే ఈ ఉత్సవాలు అప్రతిహతంగా సాగాయి. మన పూర్వీకుల జీవన విధానాన్ని, కళలను కాపాడుకుని భవిష్యత్తు తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఇంతటి గొప్ప స్పందన లభించిన నేపథ్యంలో, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, నిర్మల్ గడ్డకు ఉన్న విశిష్టతను చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మన కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, వేలాది సంఖ్యలో జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన.

జిల్లాలో మొట్టమొదటిసారిగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డు ప్రమాదాలపై అవగాహనతో కూడిన "ఫ్లాష్ మాబ్" కార్యక్రమం.
పాల్గొన్న లిటిల్ స్టార్ మరియు చావర స్కూల్ విద్యార్థులు.
రోడ్డు భద్రతా మాసోత్సవాలలో "అరవై అలైవ్" లో భాగంగా ఫ్లాష్ మాబ్
కలెక్టర్ చౌరస్త నందు, వినాయక చౌక్ నందు ఫ్లాష్ మాబ్ కార్యక్రమాలు.
అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించిన విద్యార్థులు.
ప్రజలకు నేరుగా అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ నూతన కార్యచరణ.
హెల్మెట్, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నియమాలు, సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి వాటిపై అవగాహన
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన పద్ధతులతో ప్రజలలో నేరుగా స్కూలు విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" అనే కార్యక్రమం ద్వారా చైతన్య పరచడం జరుగుతుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈరోజు జిల్లావ్యాప్తంగా పలు మండల కేంద్రాలలో మరియు స్థానిక కలెక్టర్ చౌరస్తా మరియు వినాయక చౌక్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులైన చావర స్కూల్ అకాడమీ మరియు లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థుల చే అద్భుతమైన "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన ద్వారా ప్రజలకు నేరుగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థులు సెల్ఫోన్ డ్రైవింగ్ పై, హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై, రోడ్డుపై పశువుల సంచరిస్తున్న సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలపై, సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహనతో కూడిన నృత్య ప్రదర్శన ద్వారా ప్రజలకు వాహనదారులకు నేరుగా చైతన్య పరచడం జరిగింది. ముఖ్యంగా యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లాంటివి చేయకుండా ఉండాలని విద్యార్థులచే అవగాహన కల్పించడం జరిగింది. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు స్పీడ్ లిమిట్ ఉన్న ప్రదేశాలలో వేగ నియంత్రణ చేయాలని అదేవిధంగా సూచిక బోర్డులో ఉన్న ప్రదేశాలలో తప్పనిసరిగా అప్రమత్తతతో ఉంటూ వాహనాలను నడపాలని సూచించారు. ప్రజలకు నేరుగా జిల్లాలో మొట్టమొదటిసారిగా చిన్నారులచే ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టడం మొదటిదని తెలిపారు.

మొదటి అవగాహన కార్యక్రమం ఫ్లాష్ మాబ్ కార్యక్రమం కాగా ప్రజలు ఆసక్తిగా వీక్షించి, చిన్నారుల ప్రదర్శనకు తమ అభినందనలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తామని ఫ్లాకార్డులతో తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయంలో అలరించిన సంగీత కచేరి

ముధోల్ :అమృత్ తెలంగాణ: భారతదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయక్షేత్రంలో శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు శుభ సందర్భంగా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోతరాజు జయలక్ష్మి, ఆధ్వర్యంలో సామూహిక వీణా కార్యక్రమం నిర్వహించారు. త్యాగరాజ మ్యూజిక్ కళాశాల శ్రీ భక్తరామదాస్ మ్యూజిక్ కళాశాలలో ప్రముఖ వీణా అధ్యాపకురాలిగా జయలక్ష్మి సేవలందిస్తూ తమ సంగీత సాధనతో అనేక మంది ప్రతిభావంతమైన శిష్యులను తీర్చిదిద్దారు. వీణా విద్యలో వారికి ఉన్న అపారమైన అనుభవం, నిబద్ధత, అంకితభావం వల్ల ఎంతో మంది శిష్యులు నేడు వీణా విద్వాంసులుగా ఎదిగి సంగీత లోకంలో తమ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. అటువంటి విశిష్ట కళాకారిణి అయిన జయలక్ష్మి ఎన్నో ప్రతిష్టాత్మక వీణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి అనేక పురస్కారాలు ప్రముఖుల మన్ననలు ప్రశంసలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో వసంత పంచమి సందర్భముగా బాసర క్షేత్రంలో వారి శిష్యబృందం చేత అమ్మవారికి అంకితంగా కచ్చపి అష్టోత్ర వీణా స్వరార్చనను భక్తి సంగీతం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచే దివ్యమైన కార్యక్రమంగా ఒకేసారి సామూహికంగా 108 మంది కళాకారులు తమ వీణ వైద్యంతో కలమ్మ తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి కి కళాశాల రూపంలో సమర్పించారు. సామూహిక వీణా వాయిద్యం కార్యక్రమాన్ని అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా చూసి భక్తులు మంత్రముగ్ధులయ్యారు.

# అదిలాబాదులో జాబ్ ఎలా ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులు మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ లో ఆకాశ బిందు ఆకాశ బిందు అగ్రిటెక్ వారి ఎంట్రన్స్ పరీక్ష విద్యార్థి జూనియర్ కాలేజీ రవీంద్ర నగర్ లో నిర్వహించబడుతుంది దీని ముఖ్య ఉద్దేశం వ్యవసాయ అభివృద్ధి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయడమే ఆకాశ బిందు అగ్రిటెక్ కంపెనీ వారి ముఖ్య ఉద్దేశం ప్రతి రైతులకు ఆర్గానిక్ వ్యవస్థ గురించి వివరించడం సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం ఇదివరకు రైతులో ఇంగ్లీష్ మందులు కెమికల్ మందులు వాడడం వలన భూమి యొక్క సారవంతం కోల్పోయినది సరైన దిగుబడి రావడం లేదు అందుకే సేంద్రియ ఎరువుల పద్ధతిలో పంటల సాగు చేయాలని ఆకాశ బిందు అగ్రిటెక్ వారు సేంద్రియ మందులను ఆర్గానిక్ మందులను తయారు చేస్తున్నారు వాటి యొక్క వివరాల గురించి రైతులకు తెలియపరచడం అలాగే నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కొరకు తెలంగాణ జిల్లాలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నాము అని నిర్వాహకులు తెలిపారు


AAKASHA BINDU ab agritech

Contact Info F.No 202, Radha Residency, Near D-Mart Rudrampeta, Anantapur-515 004. A.P. Cell: +91 93903 44299 info@abagritech.com
ఆదిలాబాద్ అడ్రస్: లిటిల్ లిట్ స్టార్ట్ హైస్కూల్ ప్రక్కన, ఆదిలాబాద్. సెల్: 9381077657, 7981670770

!! నిరుద్యోగులకు సువర్ణఅవకాశం !!

నిరుద్యోగ యువతి యువకులకు తెలియజేయడం ఏమనగా, AB Agritech కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావున నిరుద్యోగులు ప్రతి ఒక్కరు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మీ జీవితాలలో వెలుగును నింపుకోగలరని మనవి.

ఉద్యోగ హోదాలు & అర్హతలు

| S.No. | ఉద్యోగం | ఖాళీలు | జీతం | అర్హతలు |
|---|---|---|---|---|
| 1 | MAFO (Mandal Agriculture field Officer) | 1250 | Rs. 30,000 | Inter and Other Qualification |
| 2 | DAFO (Divisional Agriculture field Officer) | 780 | Rs. 35,000 | Any Degree |
| 3 | RAFO (Regional Agriculture field Officer) | 350 | Rs. 40,000 | Degree and PG |
| 4 | ZAFO (Zonal Agriculture field Officer) | 98 | Rs. 50,000 | Degree and PG |

పైన పేర్కొన్న ఉద్యోగాలలో ఏ ఉద్యోగం సాధించిన వారికి మరియు వారి కుటుంబసభ్యులకు "ఆరోగ్య భీమా" కంపెనీ నుండి కల్పించడం జరుగుతుంది మరియు ప్రమాద భీమా కల్పించబడును. మరియు Provident Fund and Retirement నిధులు కూడా కల్పించబడును మరియు ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్రాత పరీక్ష నిర్వహించి తీసుకోబడును. ఇట్టి వ్రాత పరీక్ష రాయుటకు ఈ క్రింది ఇచ్చిన లింక్‌లో మీ వివరాలను నమోదు ఆన్‌లైన్‌లోనే చేయాలి. ఎలాంటి సమాచారం కోసం అయిన ఈ క్రింది ఇవ్వబడిన నంబర్లను మరియు "వెబ్‌సైట్"ను సంప్రదించగలరు. సెల్: 9347341652, 7981811364, 9494510235, 8500174125, 8500424125. Web Site: www.abagritech.com

దరఖాస్తు గడువు: డిసెంబరు 2 నుండి డిసెంబరు 31 వరకు దరఖాస్తు చేసుకోగలరు.
పరీక్ష తేది: జనవరి 24 మరియు 25
Qualify Marks: BC, SC, ST - 50 Marks, OC - 60 Marks
Age 18 to 40 years and No Targets

| Syllabus: | |
|---|---|
| 1. ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులు | 50 Marks |
| 2. జనరల్ నాలెడ్జ్ | 25 Marks |
| 3. జనరల్ సైన్స్ | 25 Marks |
| Total- 100 Marks | |


# హిందువులు ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్



హాజరైన ప్రజలు




మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన విరాట్ హిందు సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం శ్రీ కమలానంద భారతి స్వామీజీతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ బాగుండాలని హిందువులు కోరుకుంటారని కానీ మనకు అన్యాయం జరిగితే ఎవరు ముందుకు రారని అన్నారు. హిందువుల ఐక్యత చాటుతు ధర్మ బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హిందువుల కోసం ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన జనతా బీడీ కంపెనీ అధినేతలు




మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 24: మెట్ పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మెట్ పల్లి జనతా బీడీ కంపెనీ, రాకెట్ టీ కంపెనీ అధినేతలు ఎండి సోహెల్, ఎండి తలహా లు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు లతో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ అని సోహైల్, తలహా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నందయ్య, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత షేక్ మహమ్మద్,నాయకులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గురుకులాల సమస్యలపై శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి గారికి వినతి పత్రం

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 24: ఈరోజు మెట్పల్లి పట్టణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవనీయులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ మంత్రివర్యులు కు తెలంగాణలో ఉన్న గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న గురుకుల పాఠశాలలో అక్కడక్కడ ఇంగ్లీష్ మాథ్స్ టీచర్ లేకపోవడం వల్ల పిల్లలకు కొంత ఇబ్బంది ఏర్పడుతుంది వారిని తొందరగా ఏర్పాటు చేయాలని రాబోయే వార్షిక పరీక్షాలకు విద్యార్థులను మంచి శిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరుతూ గురుకులాలలో అక్కడ ఒక మౌలిక వసతులు సరిగా లేవు వాటిని కూడా సరి చేయాలని కొన్ని గురుకుల పాఠశాలలో ఆరో వాటర్ ప్లాట్ ను ఏర్పాటు చేయాలని అలాగే హైదరాబాద్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ మల్కాజ్గిరి స్కూల్లో థియేటర్ ఆర్ట్ కోర్సును తొలగించారు దానిని కూడా అదే స్కూల్లో ఏర్పాటు చేస్తే పిల్లలకు ఎంతో చక్కటి భవిష్యత్తు ఉంటుందని తెలియజేస్తూ మంత్రి ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గోరుమంతుల సురేందర్ , కురుమ దేవయ్య, సోమిడి వినోద్, తరి స్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# కోరుట్ల మరియు మెట్ పెల్లి పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్







మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 24: జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి కోరుట్ల పట్టణ మహిళా సంఘాలకు 2,00,62,348 మెట్ పెల్లి పట్టణ మహిళా సంఘాలకు 1,22,02,227రూపాయల జంబో చెక్కులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు సంజయ్ , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి చెక్కు అందజేశారు అలాగే కోరుట్ల మున్సిపల్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు సెంట్రల్ లైటింగ్ వంటి 18.70 కోట్ల అంచనా నిధులతో పనులకు మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలో వాటర్ డ్రైన్స్, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఇంటర్నల్ సిసి రోడ్లు వంటి 18.70 కోట్ల నిధులకు అంచనా పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్బంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

జగిత్యాల నియోజకవర్గ కోరుట్ల మరియు మెట్ పెల్లి మున్సిపల్స్ పరిధిలో మా మహిళా సోదరీమణులు, మా చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు వడ్డీ రాయితీ కోరుట్ల పట్టణ మహిళా సంఘాలకు 2,00,62,348 మెట్ పెల్లి పట్టణ మహిళా సంఘాలకు 1,22,02,227రూపాయల జంబో చెక్కులను మా మహిళా సంఘ సోదరీమణులకు మేలు జరిగే కార్యక్రమం కోరుట్ల మున్సిపల్ కు సంబంధించిన సుమారు 18.70 కోట్ల మెట్ పెల్లి మున్సిపల్ కు సంబంధించిన సుమారు 18.70 కోట్ల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సోదరీమణుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మన తెలంగాణ రాష్ట్ర మహిళా సోదరిమణులను ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా మరియు అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్బంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం , మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత కరెంట్ ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,పెట్రోల్ బంక్ , మహిళలకు వడ్డీ లేని ఋణాలు,అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ ,సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో ప్రారంభం కాబోతున్నదని అన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ

మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు ప్రారంభించాలని వాటిద్వారా ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. మహిళలు రుణాలు తీసుకొని వివిధ రకాల వ్యాపారాలు చేసి మీరు ఆర్థికంగా ఎదిగి మీ కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా మీ పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా మహిళలు ముందుండాలని కోరారు.కోరుట్ల, మెట్ పెల్లి మున్సిపల్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు

ఈ శంకుస్థాపన చేసిన పనులు కాంట్రాక్టర్లు నాణ్యతతో పూర్తిచేయాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గం లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంక్షేమ శాఖ మంత్రి పూర్తి సహకారాలు అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.

కోరుట్ల పట్టణ మహిళా సంఘాలకు 2,00,62,348 మెట్ పెల్లి పట్టణ మహిళా సంఘాలకు 1,22,02,227రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందని తెలిపారు.

కోరుట్ల, మెట్ పెల్లి మున్సిపల్స్ కు పలు అభివృద్ధి పనులకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు కూడా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళా సంఘాలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చెందాలని కోరారు.

మున్సిపల్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినందుకు వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళాభివృద్ధి కి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.


ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!



నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com